JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | శనివారం 25-07-2026
Medchal - Malkajgiri | Saturday 25-07-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 54
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 54 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# రాజ్యమా ఉలికిపడు



...మిగతాది 2 లో

- మోడీ గారు.. మీరు యువతతో పెట్టుకున్నారు
- స్వరం మారుతోంది.. నవతరం మేల్కొంటోంది
- ఈ తరం సీబీఐ, ఈడీ, ఐటీ బెదిరింపులకు భయపడదు
- విద్యార్థులు కోరేది అధికారం కాదు.. న్యాయం, భవిష్యత్తు మాత్రమే
- 2 కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చి యువతను మోసం చేశారు
- Make in India అని చెప్పి.. Leak in India ఇచ్చారు
- ఇది రాజకీయ కార్యక్రమం కాదు.. విద్యార్థులకు సంఘీభావం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.. విద్యార్థులపై కేసులు వెంటనే ఎత్తివేయాలి
- రేప్ కేసుల్లో బెయిల్‌లు వస్తున్నాయి.. పేపర్ లీక్‌లపై మాత్రం సమాధానం ఎందుకు లేదు?
- భవిష్యత్ నిర్మాతలైన యువత మేల్కొంది.. కేంద్రం జవాబు చెప్పాల్సిందే!

## రాజ్యమా ఉలికిపడు.. తరం మారుతున్నది.. స్వరం మారుతున్నది.. నవతరం పంథా మారుతున్నది.. మోదీ పెట్టుకోకూడని వాళ్లతో పెట్టుకున్నావ్.. జాగ్రత్త.. ఈ జనరేషన్ చావుకు భయపడదు.. పుట్టినరోజు వేడుకలు రద్దు చేసుకుని యువత కోసం కదంతొక్కిన కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

దేశంలోని ప్రస్తుత పరిస్థితుల పట్ల జెన్‌జీ ఆక్రోశం వెళ్లగక్కుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఢిల్లీలో 25 రోజులుగా ఏ పార్టీ, ఏ జెండా లేకుండా పోరాటం చేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా యువత కదం తొక్కుతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. యువత కోసం మనం మాట్లాడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. యువత న్యాయమైన పోరాటానికి మద్దతుగా ఈ సభ పెట్టామని చెప్పారు. ప్రజా ఉద్యమంలో పుట్టుకొచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ తెలిపారు. ప్రజలను సమీకరించి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఘటనలు చూస్తుంటే కళ్లలో నీళ్లు తిరిగాయని అన్నారు. పిల్లలను కుళ్లబొడుస్తున్నారని తెలిపారు. యువత మోదీ, అమిత్ షా కుర్చీని అడగడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారని చెప్పారు. గాంధేయ మార్గంలో సోనమ్ వాంగ్ చుక్ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. సీబీఐ, ఈడీ, కేసులకు భయపడి మీడియా ముందుకు రాలేదని అన్నారు. మీడియా ముందుకు రాలేదు కానీ సోషల్‌మీడియా మాకు అండగా ఉందని జెన్‌జీ ముందకొచ్చిందని తెలిపారు. మోదీ పెట్టుకోకూడని వాళ్లతో పెట్టుకున్నావ్.. జాగ్రత్త అని కేటీఆర్ హెచ్చరించారు. రాజ్యమా ఉలికిపడు.. అంటూ యువత ముందుకొచ్చారని తెలిపారు. యువత పోరాడుతుంటే.. ఖలీస్తాన్, పాకిస్తాన్ అంటున్నారని మండిపడ్డారు. ఈ జనరేషన్ చావుకు భయపడే జనరేషన్ కాదని స్పష్టం చేశారు. ఈడీ, మోదీకి భయపడే జనరేషన్ కాదని అన్నారు. యువత ఆకలితో ఉంది.. మెట్టు మెట్టు ఎక్కుతారని తెలిపారు. 12 ఏళ్లుగా మతం పేరుతో చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదికి 12 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇయ్యలేదని అన్నారు. మేక్ ఇన్ ఇండియా అడిగితే.. లీక్ ఇన్ ఇండియా ఇచ్చారని మండిపడ్డారు. మేం న్యాయం అడిగితే రాజ్యం హింసకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాహుల్ ఢిల్లీలో ధర్నా చేస్తే..
## నల్లమల పులి కొడంగల్‌లో పడుకుంది..
## సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఎద్దేవా

**జయభేరి, హైదరాబాద్ :**

బీఆర్ఎస్ పార్టీ ప్రధాని మోదీతో మాట్లాడుతుంటే ఈ కేటుగాడు ఎందుకు ఉలిక్కిపడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాము ధర్నా కోసం వస్తుంటే కాంగ్రెస్ నేతలు తమ కారుకు అడ్డం పడ్డారని తెలిపారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఢిల్లీలో రాహుల్ గాంధీ ధర్నా చేస్తే.. నల్లమల పులి కొడంగల్‌లో పడుకుందని ఎద్దేవా చేశారు. ఆడపిల్లల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎలాంటి రాజకీయం చేయకుండా యువతకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ...మిగతాది 2 లో




# సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల

- జనావాసాల మధ్యన పేదలకు సొంత ఇల్లు
- పెరిగిన ధరలతో సొంత ఇల్లు కట్టుకోవడం పేదలకు భారం
- రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు సబ్సిడీ

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు చెప్పారు. కోర్ అర్బన్ ఏరియా (CURE) లో ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే గుర్తించిన స్థలాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, ప్రత్యామ్నాయంగా సంబంధిత శాఖలకు వేరేచోట స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలని చెప్పారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు. క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ. 11 లక్షలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం ఇందులో రూ. 5 లక్షల మేరకు సబ్సిడీని అందిస్తోంది. ...మిగతాది 2 లో

# పోలవరం ప్రాజెక్ట్ జాతికి అంకితం



- గోదావరి పుష్కరాల తొలిరోజు పోలవరం ప్రాజెక్ట్ జాతికి అంకితం
- కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్ట్ పనులు
- పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్ కు కేంద్రం తోడ్పాటు

**జయభేరి, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగ లేదని భావించినా, తమ హయాంలో పోలవరం ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు పైన సుదీర్ఘమైన చర్చ చేసింది. ఆంధ్రప్రదేశ్లో గోదావరి పుష్కరాలు 2027 లో ప్రారంభమయ్యే సందర్భంగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టును ఆరోజున జాతికి అంకితం చేయాలనే ఆలోచనను మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన చర్చించారు. షెడ్యూల్ ప్రకారం 2027 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి కావడంతో పుష్కరాల మొదటి రోజు శుభ సమయంలో ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తే ఇది చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని ...మిగతాది 2 లో

# పేపర్ లీక్‌లపై ప్రత్యేక బిల్లు

...మిగతాది 2 లో



# రాజీనామాలు వద్దు

- మంత్రులకు మోదీ కొత్త టాస్క్
- ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండండి!
- లీకేజీ నేరస్తులకు కఠిన శిక్షలు.. ప్రత్యేక చట్టం దిశగా సర్కార్!
- జంతర్ మంతర్ ధర్నాలు.. వీడని ఉత్కంఠ!

**జయభేరి, న్యూఢిల్లీ:**

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ అంశం దేశవ్యాప్తంగా విపరీతమైన వివాదానికి దారితీసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ప్రతిపక్షాలు, ఇతర సంస్థలు తీవ్రంగా పట్టుబడుతున్నప్పటికీ, రాజీనామాల కంటే సమస్య మూలాలను ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రాహుల్ ఢిల్లీలో ధర్నా చేస్తే..

ముందుగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. యువతకు భేషరతుగా క్షమాపణ చెప్పి కేసులు కొట్టివేయాలని అన్నారు. రాజ్యసభలో కొట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు బయల్దేరారని తెలిపారు. బీఆర్ఎస్ ఎంపీలకు కాంగ్రెస్ ఎంపీలు అడ్డం వచ్చారని పేర్కొన్నారు. మేం ఇక్కడికి వస్తుంటే కాంగ్రెస్ నేతలు మాకు అడ్డం వచ్చారని అన్నారు. మేం మోదీతో కొట్లాడుతుంటే ఈ కేడీగాడు ఎందుకు ఉలిక్కిపడుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. యూత్ కాంగ్రెస్ నేతలు తమ కారుకు అడ్డం పడ్డారని చెప్పారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ధర్నా చేస్తే.. నల్లమల పులి కొడంగల్‌లో పడుకుందని ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డి నీ బిడ్డను ఆ పిల్లలను కొట్టినట్లు కొడితే ఊరుకుంటావా అని ప్రశ్నించారు. దేశమంతా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుకుంటుందని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్, కేటీఆర్‌ది తప్పు అని అంటున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిని నిద్రలో లేపినా కేసీఆర్, కేటీఆర్ అంటున్నాడని అన్నారు. నాపై మాట్లాడిన దానికి నువ్వు రుజువు చేస్తే ఇందిరా పార్క్ దగ్గర నన్ను ఉరితీయ్ అని సవాలు విసిరారు.

మోదీని బెదిరించే దమ్ము నీకు లేదు.. మోదీని బెదిరిస్తే నిన్ను జైలులో పెడతారని భయపడుతున్నావని అన్నారు. మోదీని గల్లాపట్టి కొట్లాడే దమ్ము మాకు ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఆందోళనకు రాజకీయ నాయకులను దూరంగా పెట్టండని సూచించారు. రాజకీయ నాయకులు వస్తే మోదీ దాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని చెప్పారు.

రాజకీయ నాయకుడి కొడుకు అత్యాచారం చేస్తే బెయిల్ వచ్చింది.. కానీ సామాన్యుడికి మాత్రం న్యాయం జరగడం లేదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఏం లాభం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణం కోసం బయల్దేరిన్నాడు.. అవహేళన చేశారని గుర్తుచేశారు. 14 ఏళ్లు చావుకు, కేసులకు భయపడకుండా పోరాటం చేశారని తెలిపారు. చావు నోట్లో తలపెట్టి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆరే మనందరికీ స్ఫూర్తి అని అన్నారు.

## సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల

మిగిలిన రూ. 6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తోంది.

తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7 వేల 680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది.

ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## పోలవరం ప్రాజెక్ట్ జాతికి అంకితం

మంత్రులు అభిప్రాయపడ్డారు.

**తమ ఆలోచనలను సీఎం దృష్టికి తెచ్చిన మంత్రులు**

ఈ నిర్ణయం గోదావరి తీరప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం తో పాటు, రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. క్యాబినెట్‌లోని మంత్రులు తమ ఆలోచనలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరప్రదాయినిగా పోలవరం ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు ఏపీ రైతుల సాగునీటి అవసరాలను తీర్చే ఉద్దేశంతో నిర్మాణం చేయబడుతుంది. లక్షల ఎకరాలకు దీని ద్వారా సాగునీరు అందుతుంది.

**పోలవరం ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రగతి**

తద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుంది. రైతుల ఆదాయం జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అంతేకాదు తాగునీటి సరఫరా తో పాటు పరిశ్రమల అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు దోహదం చేస్తుంది. ఈ ప్రాజెక్టును పుష్కరాల సందర్భంగా తొలిరోజు జాతికి అంకితం చేయడం ద్వారా గోదావరి నది పవిత్రతతో పాటు, పోలవరం ఇంజనీరింగ్ విజయాన్ని ఒకేసారి సెలబ్రేట్ చేసుకోవడం అవుతుంది.

**కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్ట్ పనులు**

ఇది దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలను తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టు పనులు సాఫీగా ముందుకు సాగుతున్నాయి.

**పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్ కు కేంద్రం తోడ్పాటు**

ఇదిలా ఉంటే పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కూడా కేంద్రం నుంచి తోడ్పాటు లభిస్తుందని ఈ నదుల అనుసంధానం ప్రాజెక్టుకు కేంద్రం సానుకూలంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు జాతికి ఎప్పుడు అంకితం చేస్తాము అనేది చర్చించిన చంద్రబాబు పుష్కరాల సమయంలో పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

## రాజీనామాలు వద్దు

తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA)లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఉన్నత స్థాయి అధికారుల బదిలీలు ప్రారంభమవ్వగా, సంస్థలోని దాదాపు 47 మంది సిబ్బందిని ఒకేసారి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేశారు.

**ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండండి!**

ఈ క్యాబినెట్ భేటీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంత్రులకు ఒక ఆసక్తికరమైన, సమర్థవంతమైన పిలుపునిచ్చారు. యువత ఎక్కువగా సమయం గడిపే 'ఇన్‌స్టాగ్రామ్' ప్లాట్‌ఫామ్‌పై మంత్రులంతా మరింత చురుగ్గా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

"ఈ రోజుల్లో దేశ యువత అంతా ఇన్‌స్టాగ్రామ్‌లోనే ఉన్నారు. మన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఆలోచనలు వారికి అర్థమయ్యే రీతిలో రీల్స్, షార్ట్ వీడియోల రూపంలో వివరించాలి" అని మోదీ సూచించారు. యువతరంతో నిరంతర సంభాషణలు జరపడం ద్వారానే నిజమైన అభిప్రాయాలు ప్రభుత్వానికి చేరుతాయని ఆయన నొక్కి చెప్పారు.

**లీకేజీ నేరస్తులకు కఠిన శిక్షలు.. ప్రత్యేక చట్టం దిశగా సర్కార్!**

అంతకుముందు ఇన్‌స్టాగ్రామ్ వేదికగానే ఒక వీడియోను పంచుకున్న ప్రధాని మోదీ, పరీక్షల లీకేజీ వ్యవహారాన్ని చాలా తీవ్రమైన అంశంగా అభివర్ణించారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నిరీక్షణ, కష్టాన్ని ఈ ఉదంతం తీవ్రంగా గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులను ఇప్పటికే జైలుకు పంపించామని, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకుండా తక్షణమే పరీక్షల నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. అంతేకాకుండా, ఈ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక 'ఫాస్ట్ ట్రాక్' కోర్టులను ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని స్పష్టం చేశారు.

**జంతర్ మంతర్ ధర్నాలు.. వీడని ఉత్కంఠ!**

ఒకవైపు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన జ్వాలలు పూర్తిగా చల్లారలేదు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులతో పాటు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందేనని పలు వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రముఖ సామాజిక వేత్తల నిరాహార దీక్ష విరమణ పొందినప్పటికీ, సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం దక్కే వరకు పోరాటం కొనసాగుతుందని పలు సంస్థలు స్పష్టం చేశాయి. ఏది ఏమైనా, ప్రభుత్వ యంత్రాంగంలో శస్త్రచికిత్స చేస్తూనే, కమ్యూనికేషన్ సరిగ్గా ఉండేలా మోదీ మార్క్ వ్యూహం ఎంతవరకు పనిచేస్తుందో వేచి చూడాలి.

# కాంగ్రెస్ పార్టీకి నీట్ బూస్ట్




జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. నీట్ పేపర్ లీకేజీ ఉదంతంపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు, ఢిల్లీలో జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ లోక్‌సభలో విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ చేపట్టిన మెరుపు ధర్నా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలపై జరిగిన దాడులు ఆ పార్టీకి రాజకీయంగా సానుభూతిని తెచ్చిపెడుతున్నాయనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈ పరిణామాలు జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పునరుజ్జీవ ప్రయత్నాలకు ఊతమిస్తాయా అన్నకోణంపైనా విస్తృత చర్చ జరుగుతోంది దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్. అయితే ఇదంతా గతం, ఇప్పుడు పరిస్థితి వేరు. గతం ఒక ఘన చరిత్ర అన్నట్లుగానే కొన్నాళ్లుగా కాంగ్రెస్ పరిస్థితి తయారైంది. అయితే ఇప్పుడు పరిస్థితులు కుదటపడుతున్న వాతావరణం కనిపిస్తోందని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. 2014లో కేంద్రంలో అధికారం కోల్పోయి, ఆ తర్వాత వరుసగా జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వైఫల్యంతో కాంగ్రెస్ పార్టీ కుదేలైంది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కనీస ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అయితే గత పార్లమెంటు ఎన్నికల్లో 99 సీట్లతో ప్రతిపక్షంగా నిరూపించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు అధికార ఎన్డీఏ, మరీ ముఖ్యంగా బీజేపీపై వెన్నుచూపని పోరాటం చేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది. లోక్ సభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు సరికొత్త పంథాతో రాజకీయం చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. జాతీయ పార్టీగా ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ మిగిలిన విపక్షాలను కలుపుకుని పోవడంలో గతం కంటే మెరుగైన విధంగా పనిచేస్తోందని అంటున్నారు. కాకపోతే ఆయా పార్టీలు స్థానిక పరిస్థితులు, అంతర్గత కారణాలతో నిర్లిప్తంగా మారుతున్నా, ఆయా ప్రాంతీయ పార్టీల అగ్ర నాయకత్వానికి కాంగ్రెస్ అండగా నిలుస్తూ తనను తాను మలుచుకుంటున్న తీరు ఆకట్టుకుంటోందని అంటున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంలోనూ కాంగ్రెస్ దూకుడుగా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాని మోదీ ఇంటి ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఇందుకు తాజా ఉదాహరణగా చూపుతున్నారు. వారసత్వంగా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన రాహుల్.. ఆ పార్టీకి పునరుజ్జీవం తేవడానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు. అయితే వరుసగా మూడు ఎన్నికల్లో ఆయన వైఫల్యం చెందినా నాయకుడిగా ఇప్పుడిప్పుడు తనను తాను నిరూపించుకుంటున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రధానంగా 2024 ఎన్నికల ముందు నుంచి రాహుల్ తీరులో మార్పు వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారత్ జోడో యాత్ర ద్వారా పాదయాత్ర చేసి ప్రజలకు దగ్గరయ్యేలా ప్రయత్నాలు చేసిన రాహుల్ ఇప్పుడు దేశం ఏం కోరుకుంటుందన్న విషయమై అవగాహన పెంచుకున్నారని అంటున్నారు. దీంతో సమయానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని చక్కదిద్దేలా చురుగ్గా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు ప్రస్తుతం నీట్ పేపర్ లీక్ వ్యవహారం జాతీయస్థాయిలో కుదిపేస్తుండగా, ఈ విషయంలో కాంగ్రెస్ ఎంటర్ అయిన తీరుతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయిందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ విషయమై సుదీర్ఘ పోరాటం జరుగుతుండగా, ఈ నెల 20న నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసిందని అంటున్నారు. ఆ రోజు కేంద్ర బలగాలు విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ రాహుల్ గాంధీ చేసిన మెరుపు ధర్నా దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. అంతేకాకుండా 21న రాహుల్‌తోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు కూడా కేంద్రంపై ఒత్తిడి చేసేలా ఆందోళనలు చేయడం, ఈ విషయంలో బీజేపీ కూడా ఒక అడుగు వెనక్కి తగ్గినట్లు సంకేతాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా మారిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

మొత్తానికి తాజా పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి బూస్ట్ ఇచ్చినట్లుగా చెబుతున్నారు మరో వైపు ట్ ప్రశ్నాపత్రం లీక్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు కొనసాగిస్తున్న ఆందోళనలపై బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి స్పందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువత కొన్ని రోజులుగా ఢిల్లీ వీధుల్లో నిరసనలు కొనసాగించడం చాలా బాధకరమని ఆయన అన్నారు. పరీక్షలపై వారి ఆందోళనలు, సమస్యలు నిజమైనవని, సానుభూతితో పరిష్కరించాలని ఆయన సూచించారు. దీనిని బలప్రయోగం ద్వారా అణచివేసే శాంతిభద్రతల సమస్యగా చూడరని తాను ఆశిస్తున్నానని కేంద్ర ప్రభుత్వానికి చురకలంటించారు. ఇటువంటి చర్యలు వికసిత్ భారత్ లక్ష్యానికి అనేక వర్గాలను దూరం చేస్తుందని ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువ విద్యార్థులు కొన్ని రోజులుగా న్యూఢిల్లీ రోడ్లపై పడిగాపులు కాయడం తీవ్ర బాధాకరం... పరీక్షల వ్యవస్థలపై వారి ఆందోళనలు, భయాలు సమస్యలు నిజమైనవి... వాటికి సానుభూతితో, దీర్ఘకాలిక పరిష్కారాలతో బదులివ్వాలి... దీనిని కేవలం బలప్రయోగం ద్వారా అణచివేసే శాంతిభద్రతల సమస్యగా మాత్రమే చూడరని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.. నిరసనలు తెలుపుతున్న మహిళలు, యువతులపై క్రూరంగా వ్యవహరించడం నన్ను తీవ్రంగా కలచివేసింది... ఇలాంటి బలప్రయోగం దేశాన్ని 'వికసిత్ భారత్‌గా' తీర్చిదిద్దాలనే జాతీయ లక్ష్యం నుంచి అనేక వర్గాలను దూరం చేస్తుంది'' అని మురళీ మనోహర్ జోషీ కేంద్రంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

# పేపర్ లీక్‌లపై ప్రత్యేక బిల్లు



అర్ధరాత్రి దీక్ష విరమించిన వాంగ్‌చుక్

**జయభేరి, న్యూఢిల్లీ. జూలై 24 :**

కేంద్ర ప్రభుత్వం పేపర్ లీక్‌లను అరికట్టేందుకు బిల్లు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఉన్న కాపీయింగ్ వ్యతిరేక చట్టాలను మరింత కఠినతరం చేయనున్నారు. భవిష్యత్తులో పేపర్ లీక్ చేయాలంటేనే భయపడిపోయేలా యాంటీ పేపర్ లీక్ చట్టాన్ని తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, పేపర్ లీక్‌లపై ప్రభుత్వం గతంలో తీసుకొచ్చిన బిల్లులోనే సవరణలు చేసి నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నారు. నీట్ పేపర్ లీక్‌లపై ఢిల్లీలో జరుగుతున్న నిరసనల తర్వాత 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయమైన మార్గాల నివారణ) చట్టం, 2024'లో సవరణలు తీసుకురావాలని మోదీ సర్కార్ యోచిస్తోంది.పేపర్ లీక్‌లు అడ్డుకునే బిల్లులో ప్రతిపాదిత సవరణలకు శుక్రవారం (జూలై 24) జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఆమోదం లభించవచ్చు. కొత్త సవరణల తర్వాత, పేపర్ లీక్‌లో దోషులుగా తేలిన వారికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, 1 కోటి రూపాయల వరకు జరిమానా విధించవచ్చు. అయితే, దీనిపై కేబినెట్ భేటీ తరువాతే క్లారిటీ రానుంది. విద్యార్థుల నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అర్ధరాత్రి కీలక ప్రకటన చేశారు. వీడియోలో ఆయన మాట్లాడుతూ, 'పేపర్ లీక్ ఘటన సాధారణ విషయం కాదు. గత రెండున్నర నెలలుగా దీనిపై చర్యలు తీసుకున్నాం. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల కోసం ఆదేశాలు ఇచ్చాను. పలు శాఖలు నాకు అర్ధరాత్రి ఒక ప్రతిపాదనను అందించాయి. ఈ ప్రతిపాదనపై శుక్రవారం కేంద్ర క్యాబినెట్‌లో చర్చ జరుగుతుంది. క్యాబినెట్ సహచరుల సూచనల తర్వాత పేపర్ లీక్ బిల్లుపై తుది ప్రకటన చేస్తాం. ఆ బిల్లును వీలైనంత త్వరగా సభలో ఆమోదింపజేయడానికి ప్రయత్నిస్తాం' అని అన్నారు.పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయమైన మార్గాల నివారణ) చట్టం, 2024 ప్రకారం పేపర్ లీక్ కేసులలో 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10 లక్షల వరకు జరిమానా విధించే రూల్ ఉంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దీనిని మరింత కఠినతరం చేయడానికి సిద్ధమవుతోంది. లేకపోతే కొత్త బిల్లు ప్రవేశపెట్టి కఠిన చర్యలు చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

**కొత్త సవరణలు ఏమేం ఉండవచ్చు?**

కేసుల వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు ఎక్కువ అధికారాలు ఇవ్వనున్నారు.

గతంలో 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష.. కొత్త బిల్లు ద్వారా ఇప్పుడు 5 నుండి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించవచ్చు.

గతంలో విధించే జరిమానా మొత్తాన్ని 10 లక్షల నుండి 1 కోటి రూపాయల వరకు పెంచవచ్చు.

**దీక్ష విరమంచిన వాంగ్**

"విద్యా రంగంలో సంస్కరణలు కోరుకుంటున్న గొప్ప ఆలోచనాపరులు" అంటూ మంత్రి నోటితో ప్రశంసలు అందుకున్న సోనం వాంగ్ చుక్ .. నేడు అదే విద్యాశాఖ మంత్రి రాజీనామా కోసం రోడ్డెక్కి నిరాహార దీక్ష చేయాల్సి వచ్చింది. పర్యావరణ ఉద్యమకారుడు, ప్రముఖ విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ తన 26 రోజుల ఆమరణ నిరాహార దీక్షను విరమించిన నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన ఒక పాత సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు నెట్టింట దుమారం రేపుతోంది.2021లో సోనమ్ వాంగ్‌చుక్, ఆయన భార్య గీతాంజలి అంగ్మోలతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి ప్రధాన్ ఎక్స్ వేదికగా వారిని ఆకాశానికెత్తేశారు. "సోనమ్ వాంగ్‌చుక్, ఆయన భార్య గీతాంజలితో అద్భుతమైన సంభాషణ జరిగింది. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు, ప్రయోగశీల విద్య, నూతన ఆవిష్కరణలు, సుస్థిరాభివృద్ధి దిశగా వారికున్న ఆలోచనలు, తపన నిజంగా అభినందనీయం" అని ప్రధాన్ రాసుకొచ్చారు.అయితే, 'నీట్' పేపర్ లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 28 నుంచి సోనమ్ వాంగ్‌చుక్ జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగడం, ఇప్పుడు ఆ పాత పోస్ట్ మళ్లీ వెలుగులోకి రావడంతో నెటిజన్లు దాన్ని పెద్ద ఎత్తున షేర్ చేస్తున్నారు. "అనాడు ఆయన ఆలోచనలను మెచ్చిన మంత్రే, నేడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోవడం లేదు" అంటూ సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌ల సంప్రదింపులు, విద్యార్థులపై ఎలాంటి పోలీసు కేసులు పెట్టబోమనే రాతపూర్వక హామీల నేపథ్యంలో వాంగ్‌చుక్ తన 26 రోజుల సుదీర్ఘ దీక్షకు ముగింపు పలికారు. కాగా, జులై 20న విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్ అనంతరం మంత్రి ప్రధాన్ స్పందిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించడానికి బదులు వారిని రాజకీయ ఆయుధంగా వాడుకుంటోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ వంటి నాయకులు ప్రధాని నివాసం వద్ద ధర్నాకు దిగి అదుపులోకి వెళ్లిన పరిణామాలను ఆయన ప్రస్తావించారు.వాంగ్‌చుక్ దీక్ష విరమించినప్పటికీ, మంత్రి పాత పోస్ట్ వైరల్ కావడం ద్వారా ఈ వ్యవహారం రాజకీయంగా విద్యాశాఖను మరింత ఇరకాటంలోకి నెట్టింది.

**విద్యాశాఖ కార్యదర్శిపై వేటు**

నీట్ 2026 పరీక్షా పేపర్ లీక్‌లపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పించి, పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో నరేష్ గంగ్వార్‌ను నియమించింది. 2025 జనవరిలో ఉన్నత విద్యా విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన వినీత్ జోషి పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగానూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ విభాగాన్ని టీకే అనిల్ కుమార్‌కు అప్పగించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కాక్రోచ్ జనతా పార్టీ (CJP) ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల నిరసన నేపథ్యంలో కేంద్రం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా పరీక్షా పేపర్ లీక్ ఘటనలపై విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కూడా పలు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంపీ నిశికాంత్ దూబే స్పందిస్తూ పేపర్ లీక్ అంశంపై నిర్లక్ష్యం ప్రదర్శించినందుకే విద్యాశాఖ కార్యదర్శిని మార్చినట్లు తెలిపారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన వారితో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్ధరాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేసిన వీడియో సందేశంలో విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేపర్ లీక్‌లపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పేపర్ లీక్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసింది. ఈ అంశంపై కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నేడు చర్చించి, వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.ఐఐటీ కాన్పూర్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (IIFT) నుంచి ఎంబీఏ పూర్తి చేసిన ఎవరీ వినీత్.. 1992 బ్యాచ్‌కు చెందిన మణిపూర్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. వినీత్ జోషి గతంలో మణిపూర్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) తొలి డైరెక్టర్ జనరల్‌గా, సీబీఎస్ఈ (CBSE) ఛైర్మన్‌గా కూడా సేవలందించారు. ఇక వినీత్ జోషి స్థానంలో నియమితులైన నరేష్ గంగ్వార్ 1994 బ్యాచ్ పశ్చిమ బెంగాల్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం కేంద్ర మత్స్య, పశుసంవర్ధక పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖలోని జంతు సంవర్ధక, పాడి పరిశ్రమల విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలో రాజస్థాన్‌లోని టోంక్, ఝాలావర్, జోధ్‌పూర్, భరత్‌పూర్ జిల్లాల్లో కలెక్టర్‌గా సేవలందించారు. 2014లో రాజస్థాన్ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. ఆయన కమ్యూనికేషన్ అండ్ రాడార్‌లో ఎంటెక్, ఆర్థిక శాస్త్రంలో MA డిగ్రీలు పూర్తి చేశారు. కాగా నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ తాజా చర్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# సీజేపీతో ముగిసిన కేంద్రం చర్చలు

- రాజీనామా... మేం వెనక్కి తగ్గేది లేదు అభిజీత్ దీప్కే

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 24 :**



నీట్‌యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జకాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులతో కేంద్రం జరిపిన చర్చలు ముగిశాయి. కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్ సీజేపీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. నీట్ సహా విద్యావ్యవస్థలో కీలక అంశాలపై వీరి మధ్య చర్చ జరిగింది. ప్రధానంగా మూడు డిమాండ్లను సీజేపీ కేంద్రం ముందుంచింది. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు నీట్ పేపర్ లీక్‌తో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం, విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయొద్దని సీజేపీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీ ఆరోపణలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే సీజేపీ ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున తమ ఆందోళనలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు లభించడంతో లడఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించినప్పటికీ, ఆ నిర్ణయంతో తమకు సంబంధం లేదని సీజేపీ నేతలు తేల్చి చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి వైదొలిగే వరకు తమ ధర్నా కొనసాగుతుందని వారు వెల్లడించారు. ఈ క్రమంలోనే శుక్రవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, ఇతర ఉన్నతాధికారులతో సీజేపీ ప్రతినిధులు రెండో విడత చర్చలు జరపనున్నారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో దేశవ్యాప్తంగా ఈ అంశం హాట్ టాపిక్ యింది. ముఖ్యంగా దేశ రాజకీయాలు సైతం దీని చుట్టే తిరుగుతున్నాయి. పార్లమెంటులోనూ నీట్ పేపర్ లీక్‌పై చర్చ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు వాంగ్ చుక్ దీక్ష కొనసాగుతున్న క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా రంగంలోకి దిగి లీకేజీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యువత భవిష్యత్తును కాలరాసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, అందుకోసం పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా బిల్లు తెస్తున్నట్లు గురువారం అర్ధరాత్రి ఓ వీడియోలో తెలిపారు. పేపర్ లీక్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు నరకప్రాయంగా ఉంటుందని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రీఎగ్జామ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యపై ఫాస్ట్ కోర్ట్ ఏర్పాటు చేసి విచారణ జరుపుతామని అంతకుముందే మోదీ కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఓ ఫాస్ట్ ట్రాక్ కోర్టును సైతం నోటిఫై చేసింది. మరోవైపు, ఈ అంశంపై 26 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ గురువారం అర్ధరాత్రి దీక్ష విరమించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లు హాస్పిటల్‌కు వెళ్లి కేంద్రం తీసుకుంటున్న చర్యలను, ప్రధాని మోదీ ప్రకటనను వివరించి, విజ్ఞప్తి మేరకు మేదాంత ఆసుపత్రిలో తన దీక్షను విరమించి నిమ్మరసం తాగారు. దేశంలో హింస చెలరేగకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాంగ్‌చుక్ తెలిపారు. కేంద్రం తమ డిమాండ్లు, సమస్యలపై చర్చలు జరపాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఈ లీకేజీ కేసులపై వేగవంతమైన విచారణ జరిపేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రాంగణంలో స్పెషల్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టును నోటిఫై చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కోర్టుకు న్యాయాధికారిగా జస్టిస్ అను గ్రోవర్‌ను నియమించారు. దీంతో పాటు విద్యాశాఖలో ప్రక్షాళన చేపడుతూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని పంచాయతీ రాజ్ శాఖకు బదిలీ చేసి, ఆయన స్థానంలో నరేశ్ గంగ్వార్‌ను నియమించారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా టీకే అనిల్ కుమార్‌ను నియమించారు. వినీత్ జోషి గతంలో ఎన్టీఏ డైరెక్టర్ జనరల్‌గా, సీబీఎస్ఈ చైర్మన్‌గా వ్యవహరించారని తెలిసిందే. నీట్ సహా ఇతర ఎగ్జామ్ పేపర్ల లీక్, సీబీఎస్ఈ ఎగ్జామ్ నిర్వహణలో లోపాలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళనలు నిర్వహిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టింది. ప్రధాని హామీని, జేపీ నడ్డా ఆహ్వానాన్ని తిరస్కరించిన సీజేపీ నాయకులు.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ చేసిన ప్రకటనలతో దిగొచ్చిన సీజేపీ నేతలు శుక్రవారం మధ్యాహ్నం ఒక తటస్థ వేదికపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపేందుకు అంగీకరించారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు, జిల్లా కేంద్రాల్లో నిరసనలకు సీజేపీ నేతలు పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు కొందరు మద్దతు తెలిపారు. విద్యార్థుల జీవితాలు ముఖ్యమని, చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు రాహుల్ గాంధీ నివాసంలో సమావేశమై తమ తదుపరి ప్లాన్ రెడీ చేసుకున్నారు. అనంతరం వారు పాదయాత్రగా హోం మంత్రి అమిత్ షా ఇంటి వైపు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. నీట్ లీకేజీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు గాంధీ స్మృతి వద్ద నివాళులర్పించారు. మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే కూడా విద్యార్థులకు మద్దతుగా 2 గంటల పాటు మౌన దీక్ష చేపట్టారు. ఓవైపు సోనమ్ వాంగ్ చుక్ దీక్ష విరమించడం, మరోవైపు సీజేపీ నేతలతో కేంద్రం చర్చలు జరపనుండటం శుభపరిణామంగా చెప్పవచ్చు.



## సహృదయ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

- ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జయభేరి, యాదగిరిగుట్ట, జూలై 24 :**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంతో పాటు రాయగిరి సమీపంలో గల సహృదయ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడుతూ.. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆరె శ్రీధర్, వాసం రమేష్,ముక్కెర్ల సతీష్ యాదవ్,బండ రామ స్వామి, కొన్యాల నరసింహ రెడ్డి, కర్రె చంద్రశేఖర్, అంకం నరసింహ, దండబోయిన వీరేశం, సుధగాని ఉదయ్, నజీర్,యాకూబ్, కర్రె లింగం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు బుడిగే నాగరాజుకు రెట్రోఫీట్టెడ్ మోటో రైల్డ్ వెహికిల్ అందించండి



**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 24 :**

యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన దివ్యాంగుడు, జర్నలిస్టు నాగరాజుకు రెట్రో ఫీట్టెడ్ మోటో రైల్డ్ వెహికిల్ అందించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. శుక్రవారం యాదగిరిగుట్టలో పర్యటించిన సందర్భంగా విలేఖరులంతా మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడైన జర్నలిస్టు నాగరాజు వృత్తిలో భాగంగా వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తించారు. వెంటనే ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ జర్నలిస్టు నాగరాజుకు వెహికిల్ అందించేలా చర్యలు తీసుకోవాలని,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో మాట్లాడి వెంటనే ఇప్పించేలా చూడాలన్నారు.

## విద్యార్థులపైన లాఠీచార్జ్‌ను ఖండిస్తున్నాం

**జయభేరి, యాదగిరిగుట్ట :**



న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులను పట్టించుకోకుండా కేంద్రం వారిపై అణచివేతకు పాల్పడుతోందని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపులో భాగంగా యాదగిరిగుట్టలో శుక్రవారం బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు,విద్యార్థులు భవిష్యత్తుపై నిర్లక్ష్యం, న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై అణచివేత చర్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు.

నీట్ పేపర్ లీకేజీ,పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలు,విద్యార్థులు ప్రాణనష్టాలు,నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులకు ప్రధానమంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి,నీట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన,ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్,ఉపాధ్యక్షులు తోటకూరి శేఖర్,నాయకులు కోనేరి శ్రీనివాస్,రవి కుమార్, వెంకటేష్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.






## నేడు మన్యం కొండలో తొలి ఏకాదశి వేడుకలు

- తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం
- పూర్తయిన ఏర్పాట్లు: చైర్మన్ మధుసూదన్ కుమార్


**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయాలలో ఒకటైన మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం తొలి ఏకాదశి పర్వదిన వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా పర్వదిన వేడుకలకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి ఏకాదశి పర్వదినం రోజు జిల్లా నలుమూలల నుండి మన్యం కొండకు భక్తులు వేలాదిగా తరలి వస్తారు. తగ్గట్లు అధికారులు దేవస్థానం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవస్థానంలో ఆరోజు తెల్లవారుజామున నుండి భక్తులకు స్వామి వారు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య సదుపాయాలతో పాటు ఇతర అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్ తెలిపారు. భక్తులు దేవస్థానం అధికారులకు సహకరిస్తూ ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని తరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేత్రపర్వంగా ఊంజల్ సేవ

- శ్రీలక్ష్మీనర సింహ స్వామి వారి నిత్యరాబడి రూ.14.64 లక్షలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో శ్రీఆండాల్ అమ్మవారికి ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో శ్రీపాంచరాత్రాగమన ప్రకారం కొండపైన అద్దాల మండపంలో ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

**యాదగిరీశుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి శుక్రవారం నిత్యరాబడిలో భాగంగా రూ.14,64,239 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.59,500,బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,11,300, శ్రీసత్యనారాయణ స్వామి వారి వ్రతాల ద్వారా రూ.30,000, రూ.150 వీఐపీ దర్శనం ద్వారా రూ.1,32,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.2,63,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.42,600, ప్రసాద విక్రయం ద్వారా రూ.4,48,470, కల్యాణకట్ట ద్వారా రూ.20,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

## కేజీబీవీ ఉద్యోగుల సమస్యలపై సీఎంకు పోస్ట్ కార్డు ఉద్యమం

- టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం డోకుర్ కేజీబీవీ పాఠశాల లో శుక్రవారం మధ్యాహ్న భోజనం విరామ సమయంలో కేజీబీవీ ఉద్యోగుల సమక్షంలో పోస్టుకారుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యం. వేణుగోపాల్ మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో పనిచేసే కాంట్రాక్టు సిబ్బంది గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న అరకొర వేతనాలతో ఏలాంటి ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తు న్నారన్నరు. వీరి సమస్యలు వినిపించుకోవడానికి అనేక రకాలైనటువంటి ప్రజాస్వామ్య ఉద్యమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వంలో వీరి పట్ల చలనం లేకపోవడం దురదృష్టంగా భావిస్తున్నా మన్నారు. అనాథ, పాక్షిక అనాథ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నటువంటి వీరి పట్లా ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి న్యాయం చేస్తారని ఆశతో విధి లేని పరిస్థితుల్లో ఈ ఉత్తరం ద్వారా వారి బాధలను మీకు తెలియజేస్తున్నామని వేణుగోపాల్ అన్నారు.

కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు చాలా ఉన్నాయన్నారు. మినిమం టైం స్కేల్ వర్తింపజే యాలన్నారు. సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవు సౌకర్యాలు కల్పించాలన్నారు. వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు.హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు.కేర్ టేకర్‌ను నియమించి రాత్రి విధుల నుండి మినహా యించాలన్నారు.29 రోజుల సమ్మెకాలపువేతనం చెల్లించాలన్నారు. ఉద్యోగులందరికీ వారి స్థాయిని బట్టి క్యాడర్ డిసైడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు కె.శంకర్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణ, మండల కార్యదర్శి దేవేంద్రప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అనురాధ, సిబ్బంది రేణుక, రాధిక, విజయలక్ష్మి, పావని, జ్యోతి, ప్రభ, సుజాత, భాగ్యలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న విజయవాడలో నిర్వహించనున్న వైఎస్సార్సీపీ బీసీ సెల్ సభలో చంద్రబాబు మోసాల్ని బిసిలకు వివరిస్తాం

- మాజీమంత్రి జోగి రమేష్

వైఎస్సార్సీపీ బీసీ నాయకులు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ బీసీ సెల్ నేతలు మాజీ మంత్రి జోగి రమేశ్ మాట్లాడుతూ ఆగస్టు 9న విజయవాడలో బీసీల గర్జన కూటమి సర్కార్ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తామని జోగి రమేశ్ హెచ్చరించారు. రెండేళ్లలో బీసీలకు చంద్రబాబు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో బీసీలకు ప్రతీ విషయంలోనూ అన్యాయమే జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వారిని మోసం చేయడంతో పాటు ప్రశ్నిస్తే దాడులు, కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అభినవ పూలేగా వర్ణించారు.

## విద్యార్థులు చక్కగా చదువుకోవాలి..

- వి ఆర్ లక్ష్మీరెడ్డి...

**జయభేరి, కొలిమిగుండ్ల జూలై 24 :**

కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లి గ్రామం లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మెగా పేరెంట్స్ మీటింగ్" గ్రామంలోని అన్ని పాఠశాలల నందు నిర్వహించారు. ఈ సమావేశంలో బనగానపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ వి ఆర్. లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో పి. వెంకటమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బోయ శివ శంకర్, పెద్దిరెడ్డి, వి సి రామిరెడ్డి, పెద్దవెంకటేష్, రామలక్ష్మన్న, ఎంపీటీసీ పెద్దన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చిన్న రాజమూర్ హుండీ లెక్కింపు

- రూ.7,78,859 వచ్చిన ఆదాయం

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా దేవస్థానానికి హుండీ పరంగా రూ. 7,78,859 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో పురహితులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**వాసవి మాత అనుగ్రహంతో ఉన్నత పదవులు అధిరోహించాలి**



జయభేరి, కొండమల్లేపల్లి :

శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు(రాము) సుధాకర్, కోశాధికారిగా ఎన్నికైన పాంపాటి శ్రీధర్ లను శుక్రవారం కొండమల్లేపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలోవేద పండితులతో ఆశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీర్వాదంతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. బండారు సుధాకర్, పాంపాటి శ్రీధర్ లు ఆలయ కమిటీ సభ్యులకు, ఆర్యవైశ్య సంఘం సభ్యులకు, కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీల లక్ష్మయ్య, రాచమల్ల నరసింహ, తెరాట్పల్లి విటల్, ముచ్చర్ల కర్ణాకర్, తడకమళ్ళ శ్రీనివాస్, పరమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లలిత అమ్మవారికి ఒడి బియ్యం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ WAM మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈరోజు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో లలిత అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, ఒడి బియ్యం సమర్పించినారు. వారాహి నవరాత్రుల్లో భాగంగా చివరి రోజు సందర్భంగా అమ్మవారు వారాహి మాత రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో WAM మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలయంలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు



జయభేరి, సైదాపూర్ :

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆషాఢ మాసం సందర్భంగా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు గోరింటాకు పెట్టే కార్యక్రమాలను ఒక పండుగలా నిర్వహిస్తారు. మహిళలు మరియు పిల్లల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, సాంప్రదాయాలను గౌరవించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరుపుతారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు, వాటి విశిష్టతలు ఇక్కడ ఉన్నాయి. ఆరోగ్య అవగాహన (ఆరోగ్య రక్షణ) చర్మ వ్యాధుల నివారణ: ఆషాఢంలో వర్షాలు ఎక్కువగా పడటం వల్ల చేతులు, కాళ్లు నాని ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. గోరింటాకులోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు వీటిని నివారిస్తాయి.
శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: వాతావరణ మార్పుల వల్ల వచ్చే వేడిని తగ్గించి, గర్భిణులకు, చిన్నారులకు శరీరాన్ని చల్లబరుస్తుంది. గోళ్ల సంరక్షణ: గోళ్లు పుచ్చిపోకుండా, ఇన్ఫెక్షన్లకు గురికాకుండా కాపాడుతుంది. గర్భిణులు, బాలింతలలో ఉల్లాసంమానసిక ప్రశాంతత: గర్భిణులు, బాలింతలు అందరూ ఒకచోట చేరి పాటలు పాడుకుంటూ గోరింటాకు పెట్టుకోవడం వల్ల వారిలో ఒత్తిడి తగ్గి, మనసుకు ఉల్లాసం కలుగుతుంది.సీమంతం లాంటి వాతావరణం: కొన్ని కేంద్రాల్లో గర్భిణులకు ప్రత్యేకంగా పండ్లు, గాజులు ఇచ్చి సత్కరించి మరీ గోరింటాకు పెడతారు. పిల్లల్లో సంస్కృతిపై ఆసక్తిసాంప్రదాయాల పరిచయం: అంగన్‌వాడీ చిన్నారుల చిన్నారి చేతులకు గోరింటాకు పెట్టడం ద్వారా వారికి మన తెలుగు సంస్కృతి, ఆచారాల పట్ల చిన్నప్పటి నుంచే అవగాహన కలుగుతుంది. ఆనందం: తోటి పిల్లలతో కలిసి గోరింటాకు రంగులను చూసుకుంటూ పిల్లలు ఎంతో సంతోషిస్తారు.4. కేంద్రాల్లో పండుగ వాతావరణంసామూహిక వేడుక: అంగన్‌వాడీ కార్యకర్తలు (టీచర్లు), ఆయాలు, స్థానిక మహిళలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. మార్కెట్లో దొరికే కెమికల్ కోన్లకు బదులుగా, సహజమైన గోరింటాకు ఆకులను నూరి వాడటం వల్ల కలిగే లాభాలను అంగన్‌వాడీ టీచర్లు ఇక్కడికి వచ్చే మహిళలకు వివరిస్తారు. మహిళలు పిల్లలు ఆరోగ్యం పై అవగాహన పెంచడానికి ఈ సంప్రదాయాలను గౌరవించడానికి మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుపుతారు. ఈ కార్యక్రమంలో అంగడి బడి టీచర్ కొలిపాక అంజలి, ఆయమ్మ,కొలిపాక స్వప్న గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జయభేరి, దేవరకొండ :



పద్మశాలి సహకార సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చేరిపల్లి బాలరాజు నూతన పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేతతో కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా పద్మశాలి సమాజానికి సముచిత గౌరవం, ప్రాధాన్యం కల్పిస్తోందని అన్నారు. ఇందిరమ్మ చీరల పథకం ద్వారా పద్మశాలి నేత కార్మికులతో నాణ్యమైన చీరలను తయారు చేయించి పంపిణీ చేయడం ద్వారా వారి ఉపాధికి భరోసా కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో దేవరకొండ, మిర్యాలగూడ, చండూరు, పోచంపల్లి మున్సిపాలిటీలకు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన చైర్మన్లను నియమించడం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమకారుడు, పద్మశాలి బిడ్డ పున్న కైలాష్ నేత కి అవకాశం కల్పించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి నిదర్శనమని తెలిపారు.
దేవరకొండ పట్టణంలోని పాత బజారులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని పద్మశాలి సమాజం ఎన్నాళ్లుగానో కోరుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అలాగే పట్టణంలోని బజార్లలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దేవరకొండ ఖిల్లా గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.
నేను ఎమ్మెల్యేగా కాదు మీ కుటుంబ సభ్యుడిగా, మీ బిడ్డగా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను. పద్మశాలి సమాజం ఐకమత్యంతో ముందుకు సాగి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ, పద్మశాలి సమాజానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని కొనియాడారు. రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, శ్రీ రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథ్, పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఉన్న శైలజ వెంకటేశ్వర్లు, పద్మశాలి సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పద్మశాలి సంఘం సభ్యులు, యువ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

- పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కె.హర్షవర్ధన్

జయభేరి, దేవరకద్ర :




నీట్ అక్రమాలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను దేవరకద్ర మండలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం మీదుగా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులపై నిరంకుశ పాలన అనుసరిస్తుందన్నారు. ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 20 రోజులుగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తుండగా ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం సరికాదన్నారు. పోలీసుల కాళ్లపై వేడుకున్న కనికరించని ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలన్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రశ్నిస్తున్న విద్యార్థులపై దాడి చేయడం బిజెపి ప్రభుత్వానికి చెల్లిందన్నారు. ప్రజాస్వామ్యం దేశంలో నిరసన తెలిపే ఉద్యమకారులపై అణచివేత సరికాదని ఢిల్లీ పోలీసుల నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు. ఉద్యమాన్ని అణిచివేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ ప్రవీణ్, పవన్, అఖిల, అనూష, పావని, నందిని తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

- రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి

జయభేరి, కొండమల్లేపల్లి :



"మార్పు.. మార్పు.." అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సమైక్య పాలన నాటి విద్యుత్ సమస్యలను మళ్లీ తెలంగాణ రైతులపై మోపిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.శుక్రవారం కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట రైతులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కోతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని, రైతులు వరి నాట్లు వేస్తున్న కీలక సమయంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వ్యవసాయ పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయాల కారణంగా తాగునీటి సరఫరాపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.రైతుల సాగు అవసరాలు, ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ కోతలను పూర్తిగా నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్డగోలు విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతుండగా, మరోవైపు లోవోల్టేజ్ సమస్యలతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తూ ఆందోళనలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను వెంటనే అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. అనంతరం కరెంట్ DE కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి,మండలాల మాజీ అధ్యక్షులు TVN రెడ్డి, రామావత్ దాస్రు నాయక్,రాజీనేని వెంకటేశ్వర్ రావు,దొంతం చంద్రశేఖర్ రెడ్డి ,PACS చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,చింతపల్లి సుభాష్, బొడ్డు గోపాల్ గౌడ్,రెటినేని ముత్యపు రావు,కేసాని లింగా రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, జార్పుల లోక్యా నాయక్, గాజుల ఆంజనేయులు,ముక్కమల్ల బాలయ్య ,కేతావత్ రవీందర్, మునగాల అంజి రెడ్డి,యాసాని రాజవర్ధన్ రెడ్డ,గుండెబోయిన లింగం యాదవ్,సర్పంచులు, కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

జయభేరి, షాద్ నగర్, జులై 24 :




బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డిగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ భీశ్వ మాధవి - రామకృష్ణ దంపతుల వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
రైతు సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రైతును గౌరవించే భావనతో వ్యవసాయ క్షేత్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేటీఆర్ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ సహకార యూనియన్ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ స్త్రీ శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేద్దాం

- చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శనివారం నిర్వహించు పర్యటన విజయవంతం చేద్దామని చిన్నచింతకుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. వెంకటేష్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9 గంటలకు చిన్నచింతకుంట మండలం కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణ పనులను ఆర్అండ్ బి ఇఎన్ఎస్ సి బివిరావుతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అక్కడ జరుగు సమీక్ష సమావేశంలో కూడా ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అలాగే దేవస్థానం వద్ద తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహిస్తున్న లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అనంతరం స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకుని అక్కడ జరిగిన పలు పూజా కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమానికి చిన్నచింతకుంట మండలం సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మైనార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కే.వెంకటేష్ యాదవ్ కోరారు.

## షాద్‌నగర్‌లో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం

- ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



జయభేరి, షాద్ నగర్, జులై 24 :

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, శ్రీశైలం, కొప్పు బాషా, కేస్ రత్నం, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్‌తో పాటు స్థానిక బీజేపీ నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, జిల్లాలో పార్టీ కార్యకలాపాలపై నాయకులు చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ విడుదల చేశారు.

# నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఎన్ఎస్‌యూఐ, బీసీ జనసేన విద్యార్థి విభాగం
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్

**జయభేరి, షాద్ నగర్, జులై 24 :**



దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ పై నేడు బంద్ విజయవంతం. విద్యార్థుల జీవితాలతో చలగాటమాడిన కేంద్ర ప్రభుత్వ లీకేజీల తీరును నిరసిస్తూ షాద్ నగర్ లో నేడు బందు పూర్తి స్థాయిలో విజయవంతమైనట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యుడు ఆకాష్ నాయక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బిలాల్, బీసీ జనసేన విద్యార్థి విభాగం నాయకులు అఖిల్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించడం విద్యార్థుల ఆందోళనకు లభించిన మద్దతుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని విమర్శించారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, శివ రాంచరణ్, రోహిత్, సృజన్, వంశీ, రహన్, ప్రవీణ్, వికాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన్, హర్షిత్, గణేష్, పవన్, సాయి చవాన్ తదితర విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న వారికి కన్నీరు తుడిచే కరుణ ఎమ్మెల్యే జీఎంఆర్ సొంతం



- ప్రజా సంక్షేమాన్ని తన శ్వాసగా మలుచుకున్న మహోన్నతమైన వ్యక్తిగా గుర్తింపు

**జయభేరి, దేవరకద్ర :**

అధికారం అనేది హోదా కాదు అదొక బాధ్యత అని నమ్మి అడుగడుగునా ప్రజా సంక్షేమాన్ని తన శ్వాసగా మలుచుకున్న మహోన్నతమైన వ్యక్తి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అని ప్రజలు కొనియాడు తున్నారు.ప్రజల గుండెల్లో చెరగని స్థానం దేవరకద్ర గడ్డపై ప్రజాసేవే పరమావధిగా జన్మించిన కారణజన్ముడు ఎమ్మెల్యే జిఎంఆర్ అని నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు. నియోజకవర్గంలో ఏ మూలన సమస్య ఉన్నా నేనున్నాను అంటూ అండగా నిలిచే ధైర్యం, కష్టాల్లో ఉన్నవారికి కన్నీరు తుడిచే కరుణ ఆయన సొంతం అంటున్నారు. అభివృద్ధికి ప్రతిరూపం అలసిపోని పోరాటం నియోజకవర్గ ప్రగతి కోసం, రైతు సంక్షేమం కోసం, యువత భవిష్యత్తు కోసం అహరహం శ్రమిస్తున్న నిజమైన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే జిఎంఆర్ అని అంటున్నారు. సుపరిపాలన - పారదర్శకత, పదవుల కంటే ప్రజల ప్రేమే మిన్న అని భావిస్తూ, నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లిన నాయకత్వం ఆయన సొంతం అని అంటున్నారు. నాయకత్వ పటిమ మాటల కన్నా చేతలకే ప్రాధాన్యతనిస్తూ, దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచిన దార్శనికుడు అని ప్రజలు అభినందిస్తున్నారు.

## మేడ్చల్ డివిజన్ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్



**జయభేరి, మేడ్చల్:**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ డివిజన్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని, ప్రజలందరూ ఆనందంగా, శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆకాంక్షించారు.

## ఘనంగా బీజేపీ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసి పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, గత బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కుటుంబ పాలన వల్ల రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, దేశభక్తి, జాతీయత, హిందుత్వ భావజాలంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందుత్వం అంటే ప్రతి భారతీయుడి ఆత్మగౌరవం, దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే జీవన విధానమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని, ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల అంకితభావమే భారతీయ జనతా పార్టీకి అతిపెద్ద బలమని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు గారు కళ్యాణ్ నాయక్ గారు తూటుపల్లి కుమార్ కేతావత్ లాలు నాయక్, సాదినేని శ్రీనివాసరెడ్డి, మొగులయ్య , దోనూర్ వీరారెడ్డి అంకురి నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి , చనముని రాములు, నక్క వెంకటేష్ పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్ మండల, పట్టణ, మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌కు యుఎస్ఎఫ్ఐ మద్దతు

**జయభేరి, మేడ్చల :**




ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్య, ఉపాధి హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ నిర్వహించడాన్ని నిరసిస్తూ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ విద్యారంగ ప్రైవేటీకరణ, ఫీజుల పెంపు, ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాల భర్తీ, విద్యార్థి సమస్యల పరిష్కారం వంటి డిమాండ్లతో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో దేశ రాజధానిలో వేలాది మంది విద్యార్థులు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, మహిళా విద్యార్థినులపై కూడా దాడులు జరగడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాస్తూ విద్యార్థులపై దాడులు చేయడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చామని చెప్పారు. యుఎస్ఎఫ్ఐ ప్రధానంగా నాలుగు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందుంచింది. నిరసన చేస్తున్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని, లాఠీచార్జ్‌కు ఆదేశించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యఉపాధి సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు ప్రారంభించాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

మేడ్చల్ నియోజకవర్గంలోని పాఠశాలలు, కళాశాలల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించి బంద్‌ను విజయవంతం చేశామని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, ప్రసాద్, చిరు, టింకు, నందీష్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన సేవా కార్యక్రమాలు

- అనాథలకు, వృద్ధులకు దుప్పట్లతో పాటు ప్రత్యేక భోజన సౌకర్యాలు ఏర్పాటు.. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, జులై 24 :**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు షాద్ నగర్ పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా సమాజంలోని నిరుపేదలు, అనాథలు,వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని షాద్ నగర్ పట్టణం లోని మలయాళ స్వామి ఆశ్రమం మరియు ఆర్టిసి కాలనిలోని నవోదయ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు ప్రత్యేక భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం చేయకుండా,సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం బీఆర్ఎస్ పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు. అనాథలు,వృద్ధులతో కలిసి సమయం గడిపి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు బీఆర్ఎస్ నాయకులు.వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు అనిత రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్,గౌస్ జానీ, మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి,ఈశ్వర్ రాజు, కానుగు అనంతయ్య,మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి,యువ నాయకులు దినేష్ సాగర్, సరికొండ మల్లేశ్,బాధేపల్లి గోపాల్ గౌడ్,అశోక్, సంతోష్ యాదవ్,వసీం,తమ్మగొండ సురేష్,అరుణ్, రాఘవేందర్ పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

- క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో యంజాల్ లోని ప్రత్యక్ష పాల్లివ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు.అనంతరం తుడుం గణేష్ మాట్లాడుతూ కేటీఆర్ ప్రజలకు చేరువైన నాయకుడిగా, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కొనియాడారు. ఐటీ రంగం అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ వార్డు సభ్యుడు శశికుమార్, నాగరాజు ముదిరాజ్ , నరేష్ కుమార్, బాలేష్ యాదవ్, నరసింహ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు




**జయభేరి, మేడ్చల్ :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుడూర్-కిస్తాపూర్ డివిజన్ 298 పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ నేతలు సందర్శించారు. డివిజన్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజుతో కలిసి బూత్‌లలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులతో సమావేశమై కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి అర్హ ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్‌ల వద్ద ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ కౌన్సిలర్ దేవా, కృష్ణ యాదవ్, సతీ రెడ్డి, సురేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


## వెంకన్న గిరి ప్రదక్షిణ సందర్భంగా భారీ వాహనాల రాకపోకలపై తాత్కాలిక నిషేధం

**జయభేరి, పరవాడ:**

శ్రీ భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఈ. బోనంగి కాలనీ పరవాడలో శనివారం గిరి ప్రదక్షిణ కార్యక్రమం వలన ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున గిరి ప్రదక్షణ చేయును న్న మార్గంలో ప్రజల భద్రత మరియు ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా మధ్యాహ్నం 04:00 గంటల నుండి సాయంత్రం 08:00 గంటల వరకు పరవాడ ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయబడతాయని పరవాడ పోలీస్ శాఖ తెలిపింది. ఆ సమయంలో సింహాద్రి జంక్షన్ నుండి పరవాడ వైపు మరియు పరవాడ వైపు నుండి సింహాద్రి జంక్షన్ వైపు వచ్చే కంటైనర్ లారీలు, ట్రైలర్లు, ట్యాంకర్లు, టిప్పర్లు మరియు ఇతర భారీ వాహనాలు పై పేర్కొన్న సమయంలో అనుమతించబడవని తెలిపారు. ఈ సందర్భంగా పరవాడ పోలీస్ శాఖ లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు మరియు డ్రైవర్లు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకొని పోలీసు శాఖకు సహకరించవలసిందిగా కోరడమైనదని తెలిపారు.

## సమాజానికి మంచి పేరు తీసుకురావాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) ఆలేటి రమేశ్ కుమార్తె యశ్న అన్నప్రాశన మహోత్సవం శుక్రవారం కుషాయిగూడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిన్నారి యశ్నకు అన్నప్రాశనం సందర్భంగా ఆశీర్వదించి, ఆమె ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఎదిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహణ

జయభేరి, పరవాడ:

మెగా పేరెంట్ -టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరవాడలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, భవిష్యత్ లక్ష్యాలపై పరస్పరం చర్చించారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్‌తో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ప్రదర్శనను తల్లిదండ్రులు,విద్యార్థులు ఆసక్తిగా వీక్షించి అభినందించారు.అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించగా అధ్యాపకులు వాటిని శ్రద్ధగా ఆలకించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించారు.తదుపరి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి పాల్గొని భోజనం చేశారు. ఆత్మీయ వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహనను మరింత బలోపేతం చేసి విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని పరవాడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్ బాబు కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.



## దేశపాత్రునిపాలెం జెడ్పీ హైస్కూల్‌లో అభయ పై అవగాహన కార్యక్రమం



జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీహెచ్. భీమరాజు పరవాడ మండలం దేశపాత్రునిపాలెం జెడ్పీ హైస్కూల్లో అభయపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు మహిళల భద్రత, బాలల హక్కులు, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అత్యవసర పరిస్థితుల్లో 112, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, అలాగే శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఏవైనా వేధింపులు, సైబర్ మోసాలు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కలిపి సుమారు 100 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సీహెచ్. భీమరాజు మాట్లాడుతూ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు చట్టాలపై అవగాహన పెంచుకొని పిల్లల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## గంధమల్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను

- గంధమల్ల గ్రామ సర్పంచ్ బొత్త రాములు



జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని ఎస్సీ మాల కాలనీలో సి ఆర్ ఆర్ నిధులతో 8 లక్షల 50 వేల రూపాయలతో పూర్తిగా సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ గ్రామంలో గ్రామ సిసి రోడ్లను పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిసి రోడ్లు పూర్తిచేసిన అనంతరం ఎస్సీ కాలనీవాసులు సర్పంచ్ బొత్త రాములు ను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, వార్డు సభ్యులు కలకుంట్ల సత్యనారాయణ, మాడిశెట్టి మహేందర్, సాగర్ల ఎల్లేష్, కార్యకర్తలు బర్ల అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీశైలం, నాయకులు దాసరి లింగమ్మ, నాగపురి నర్సయ్య, దాసరి కరుణాకర్, గుమ్మడి రాజు, బరిగల సత్తయ్య, బరిగల రాజు, చంద్రయ్య, బర్ల శీను, బరిగల చంద్రకళ, దాసరి కృష్ణవేణి, దాసరి సుజాత, బర్ల యాదమ్మ, కూతురు సత్తయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానం

- డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

జయభేరి, కాప్రా :

సైనిక్‌పురి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసం లో చర్లపల్లి డివిజన్ పరిధిలోని VR కాలనీ లో డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానించి, కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే గారిని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు నిర్లక్ష్యంతో యూకేజీ చిన్నారి సహస్ర దుర్మరణం

- బాధితులకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

జయభేరి, షాద్ నగర్, జులై 24 :



చౌదర్‌గూడ మండలం కాస్లాబాద్ గ్రామానికి చెందిన కృష్ణయ్యమనీష దంపతుల కుమార్తె, అబ్యాస్ విద్యాపీఠం పాఠశాలలో యూకేజీ చదువుతున్న చిన్నారి సహస్ర...స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా సాయంత్రం ఇంటి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం అత్యంత హృదయ విదారకం. పాఠశాల యాజమాన్యం, డ్రైవర్ల బాధ్యతారహిత వైఖరి కారణంగానే పసికందు ప్రాణాలు గాల్లో కలిసిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్, రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ మృతిచెందిన చిన్నారి సహస్ర తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. పాఠశాల బస్సుల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను విస్మరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి చిన్నారి ప్రాణాల బలికి కారణమైన బస్సు డ్రైవర్‌తో పాటు స్కూల్ మేనేజ్‌మెంట్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారిని కోల్పోయి రోడ్డున పడిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి తక్షణమే రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ మరియు రవాణా శాఖ అధికారులు స్కూల్ బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి బస్సు వద్ద అటెండర్లు ఉండేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని హెచ్చరించారు.

## శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామివారి గిరిప్రదక్షిణకు పూర్తియైన ఏర్పాట్లు

- ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామ గోవింద రావు వెల్లడి
- ముఖ్య అతిధిగా పాల్గొనున్న ఎమ్మెల్యే పంచకర్ల
- భక్తులకు ఉచిత వసతులు, వైద్య శిబిరం





జయభేరి, పరవాడ:

పరవాడ మండలం, ఈ.పి. బోనంగి ప్రసన్నా నగర్ కాలనీ కొండపై వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామివారి గిరిప్రదక్షిణ మహోత్సవం ఈ నెల 25వ తేదీ శనివారం సాయంత్రం 4:00 గంటలకు అత్యంత వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామగోవిందరావు తెలిపారు.

ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారు.ఈ గిరిప్రదక్షిణ స్వామివారి పాదాల వద్ద ప్రారంభమై గౌతు లచ్చన్న నగర్, పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్, ఇండస్ట్రియల్ పార్క్ బైక్ ట్రాక్, ఈ.పి. బోనంగి కాలనీ మీదుగా తిరిగి స్వామివారి పాదాల వరకు సాగుతుంది. గిరిప్రదక్షిణ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. భక్తుల కోసం మార్గమధ్యంలో ఉచితంగా మజ్జిగ తాగునీటి ప్యాకెట్లు అందుబాటులో ఉంచడమే కాకుండా శ్రీ ఆధ్య హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించనున్నారు.గిరిప్రదక్షిణ పూర్తి చేసుకున్న భక్తులందరికీ స్వామివారి దివ్య దర్శన భాగ్యం కల్పిస్తారు. ఈ పావనమైన గిరిప్రదక్షిణ మహోత్సవంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామివారి దివ్య కృపాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ కోరింది.

ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు మేడిశెట్టి బాలాజీ,కార్యదర్శి లాలం అప్పలనాయుడు, కమిటీ సభ్యులు సిహెచ్.వి సత్యనారాయణ, ఆర్ వి నారాయణ, అర్. ధనరాజు, ఎంవిజిఅర్ శేఖర్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కార్మికులకు వేతనాలు పెంపుకై కలెక్టరేట్ ధర్నాకు తరలిరండి

- ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి పిలుపు

జయభేరి, పరవాడ:



పరవాడ ఫార్మా కంపెనీలో కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నారని కార్మిక చట్టాలు అమలు కావడంలేదని 15 ఏళ్లగా ప్రభుత్వాల అండతో యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని, 2011లో ఫార్మ పరిశ్రమల్లో వేతనాలు సవరణ చేసి ఆ తర్వాత 2016,20 21,2026 లో అంటే మూడుసార్లుగా 15 సంవత్సరాలైనా వేతనాల పెంపు జీవో ఇవ్వలేదని ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వేతనాల పెంపకై ధర్నా నిర్వహిస్తున్నట్లు ఈ ధర్నాలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం ఫార్మసిటీలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 30 జరిగే ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలలో కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కుటమి ప్రభుత్వాలు వేతనాలు పెంచకుండా కార్మికులందరికీ నష్టం చేశారు. మూడుసార్లు వేతనాలు పెంచి ఉంటే ఇప్పుడు వచ్చే వేతనాలు కంటే సుమారు పదివేల రూపాయలు ఎక్కువ వచ్చి ఉండేవని అలా చేయనందున కార్మికుల ప్రతి నెలా వేలాదిరూపాయలు నష్టపోతున్నారని ప్రభుత్వ విధానాల వలన విద్య, వైద్యం గ్యాస్, పెట్రోల్ ,కరెంట్ చార్జీలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. జీతాలు మాత్రం పాతాళానికి తొక్కి వేయబడుతున్నాయన్నారు వెంటనే వేతనాలు పెంపుదాలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్మికుల వేతనాలు పెంచాలని ఈనెల 30న ధర్నా జరుగుతుందని ఈ ధర్నాలో పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని గనిశెట్టి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో రమేష్, దేవరాజ్, ఈశ్వరరావు, దేవకిషోర్, కృష్ణ, లక్ష్మణ్, రాము, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రజలు సంసిద్ధంగా ఉండాలి

జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :



నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రజలు సంసిద్ధంగా ఉండాలని అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గ్రామాల అభివృద్ధి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమభావన సంఘాల భవనాలు, సంఘ బంధాల ద్వారా ప్రతి రైతు భూమిలో జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట గుంత, ప్రతి ఊరికి ఊట గుంట, నినాదంతో ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందుకు నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రజలు సంసిద్ధం చేయాలని అన్నారు. ఎండిపోయిన బోరు బావులను పునరుద్ధించరించుటకు ఆర్డబ్ల్యూఎస్ ఈజీఎస్ సమన్వయంతో పనులు చేయాలన్నారు. ఏ ఈ పి ఆర్ ద్వారా సంఘం బంధాల సమన్వయంతో బిల్డింగు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు .గ్రామాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నందున చెట్ల పెంపకము కూలీలతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెంట్ శ్రవణ్ కుమార్, ఏపీఓ ఎర్ర నారాయణ, ఈసీ యశోద ,ఏ ఈ పి ఆర్ చక్రధర్, ఏ ఈ ఐబి బిక్కు నాయక్, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, టెక్నికల్ అసిస్టెంట్లు చందు, జ్యోతి, బైపాల్, భాస్కర్, ఐఏఈఆర్డబ్ల్యూఎస్ అనంతరెడ్డి ,ఏఈ హౌసింగ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిసిఐకేపి, అన్ని గ్రామాల సంఘ బంధాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి సందర్భంగా షిరిడీకి ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర బస్సు

జయభేరి, ఘట్‌కేసర్, జూలై 24 :

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని టీజీఎస్ఆర్టీసీ చెంగిచెర్ల డిపో ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎస్ స్వాతి తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ షిర్డీ యాత్రలో మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శని శింగణాపూర్, షిర్డీ సాయిబాబా, నాసిక్ త్రయంబకేశ్వర్, తుల్జాపూర్ భవాని అమ్మవారి దేవాలయాల దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక యాత్ర జూలై 27, 2026న సాయంత్రం 6 గంటలకు చెంగిచెర్ల డిపో నుంచి నాన్ ఏ/సీ సూపర్ లగ్జరీ బస్సు ద్వారా ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణంతో పాటు భక్తి, శాంతి, ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా యాత్రను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాత్రకు పెద్దలకు రూ.4,000, పిల్లలకు రూ.3,000గా చార్జీలు ఉంటాయని. ఆసక్తి గల భక్తులు ముందస్తుగా తమ సీట్లను బుక్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలు, రిజర్వేషన్ కోసం 9110505820, 9000769694, 7416400228, 7993291705, 9948886516 నంబర్లను సంప్రదించాలని చెంగిచెర్ల డిపో మేనేజర్ స్వాతి కోరారు.

## విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను విరమించుకోవాలి



జయభేరి, ఉప్పల్ :

ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణి, దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (BRSV) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను విరమించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను ప్రారంభం

జయభేరి, కాప్రా :

ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ ఫ్యాషన్ మాల్ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, నిజామాబాద్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్‌ను సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఈసీఐఎల్ ప్రాంతంలో ఆధునిక వసతులతో కూడిన ఫ్యాషన్ మాల్ ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఒకే చోట కుటుంబ సభ్యులందరికీ నాణ్యమైన దుస్తులు అందుబాటు ధరల్లో లభించేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, హైదరాబాద్ తూర్పు ప్రాంత అభివృద్ధిలో ఇటువంటి వాణిజ్య సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు.



# మహిళల ఆరోగ్యానికి ఇవి శ్రీరామ రక్ష..

## రోజూ తీసుకుంటే ఊహించని అద్భుతాలు..

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు రెట్టింపు బాధ్యతలను మోస్తున్నారు. అటు ఆఫీసు పని, ఇటు ఇంటి బాధ్యతలను చక్కబెట్టే క్రమంలో తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. ఫలితంగా చిన్న వయసులోనే తీవ్రమైన అలసట, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయి. అయితే వీటన్నింటికీ మన పురాతన ఆయుర్వేదంలో అద్భుతమైన పరిష్కారాలు ఉన్నాయని ప్రముఖ హెల్త్ కోచ్ డింపుల్ జాంగ్డా సూచిస్తున్నారు. ప్రతి మహిళ తన ఆహారంలో భాగం చేసుకోవాల్సిన మూడు ముఖ్యమైన మూలికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అశ్వగంధ

అశ్వగంధను కేవలం పురుషులకే పరిమితమైన మూలికగా చాలామంది భావిస్తారు. కానీ ఇది మహిళలకు ఒక సంజీవని లాంటిది. దీనిని అడాప్టోజెన్ అని పిలుస్తారు. ఇది శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను తగ్గించి, నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరచడంలో, శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మార్కెట్లో లభించే అశ్వగంధ పొడిని గోరువెచ్చని పాలలో కలుపుకుని లేదా హెర్బల్ టీ రూపంలో తీసుకోవచ్చు.

### శతావరి (ఆస్పరాగస్): స్త్రీలకు అసలైన నేస్తం

ఆయుర్వేదంలో శతావరికి ఉన్న ప్రత్యేకతే వేరు. వంద రోగాలను నయం చేసే శక్తి దీని సొంతం. పీసీఓఎస్, సంతానలేమి, క్రమరహిత రుతుస్రావం వంటి సమస్యలతో బాధపడే మహిళలకు శతావరి అద్భుతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. మీరు గర్భం దాల్చాలని ప్లాన్ చేస్తున్నా లేదా మెనోపాజ్‌లో ఉన్నా, శతావరి హార్మోన్లను అదుపులో ఉంచుతుంది. బాలింతలలో పాల ఉత్పత్తిని పెంచడానికి కూడా ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని పాలు లేదా తేనెతో కలిపి రోజుకు ఒకసారి తీసుకోవడం శ్రేయస్కరం.

### తులసి: మానసిక ఉల్లాసానికి మారుపేరు

ప్రతి ఇంట్లో ఉండే తులసి కేవలం పూజకే కాదు, ఔషధ గుణాల గని కూడా. తులసి శరీరంలో సెరోటోనిన్ విడుదలకు దోహదపడుతుంది. ఇది ఆందోళన, నిరాశను దూరం చేసి మనసును ఉల్లాసంగా ఉంచుతుంది.ఇది శరీరంలోని జీర్ణ అగ్నిని ప్రేరేపించి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల బరువు తగ్గాలనుకునే వారికి, నీరసంగా ఉండేవారికి మంచి ఫలితం ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 34 ఆకులను నమలడం లేదా తులసి టీ తాగడం వల్ల ఊపిరితిత్తులు, జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటాయి.

**ముఖ్య గమనిక: నిపుణుల సూచన**

ఆయుర్వేద మూలికలు సహజమైనవే అయినప్పటికీ, ప్రతి ఒక్కరి శరీర తత్వం వేరుగా ఉంటుంది. కాబట్టి వీటిని మీ దినచర్యలో భాగం చేసుకునే ముందు ఒకసారి ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ముఖ్యంగా గర్భిణీలు, ఇతర మందులు వాడుతున్న వారు సరైన మోతాదు కోసం నిపుణుల సలహా తీసుకోవాలి.

ఆరోగ్యం అనేది బాధ్యత మాత్రమే కాదు, అది ఒక పెట్టుబడి. మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టినప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మూడు మూలికలను సరైన పద్ధతిలో వాడి సహజసిద్ధమైన ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోండి.



# మీ పొట్ట కొవ్వు కరగాలంటే ఏది బెస్ట్ ఎక్సర్‌సైజ్?

ఆరోగ్యంగా ఉండాలన్నా, బరువు తగ్గాలన్నా వ్యాయామం తప్పనిసరి. అందులోనూ వాకింగ్, రన్నింగ్ అత్యంత ప్రజాదరణ పొందిన మార్గాలు. అయితే, వీటిలో ఏది త్వరగా ఫలితాన్ని ఇస్తుంది? ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయిన మొండి కొవ్వును కరిగించడానికి ఏ వ్యాయామం ఎలా సహాయపడుతుంది.? వయస్సు, ఫిట్‌నెస్ స్థాయి, ఆరోగ్య స్థితిని బట్టి ఏది ఎంచుకోవాలో ఈ చిట్కాలు స్పష్టం చేస్తాయి. బరువు తగ్గడానికి సిద్ధమవుతున్న వారికి ఇది ఒక సరైన గైడ్.మీ శరీరానికి ఏది సరిపోతుంది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### కేలరీల ఖర్చు:

సాధారణంగా ఒక గంట పాటు వేగంగా నడవడం వల్ల సుమారు 200 నుండి 300 కేలరీలు ఖర్చవుతాయి. అదే ఒక గంట పాటు రన్నింగ్ చేస్తే 500 నుండి 800 కేలరీలు వరకు కరిగించవచ్చు. అంటే, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు ఖర్చు చేయాలంటే రన్నింగ్ ఉత్తమ ఎంపిక.

### పొట్ట కొవ్వుపై ప్రభావం:

పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించడానికి రన్నింగ్ చాలా వేగంగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని మెటబాలిజం రేటును పెంచి, వ్యాయామం ముగిసిన తర్వాత కూడా కేలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. అయితే, నడక వల్ల కూడా క్రమంగా కొవ్వు తగ్గుతుంది, కానీ దీనికి ఎక్కువ సమయం పడుతుంది.

### నడక:

వయసు పైబడిన వారు, అధిక బరువు (Obesity) ఉన్నవారు, కీళ్ల నొప్పులు లేదా గుండె సమస్యలు ఉన్నవారికి నడక సురక్షితం. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.

### పరుగు:

వేగంగా బరువు తగ్గాలనుకునే యువకులు, ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేనివారు రన్నింగ్ ఎంచుకోవచ్చు. ఇది ఎముకల బలాన్ని పెంచుతుంది.

### జాగింగ్ vs రన్నింగ్:

రన్నింగ్ కంటే కొంచెం తక్కువ వేగంతో పరిగెత్తడాన్ని జాగింగ్ అంటారు. రన్నింగ్ చేయలేని వారు జాగింగ్‌తో ప్రారంభించి, నెమ్మదిగా వేగాన్ని పెంచవచ్చు.

### ముఖ్యమైన చిట్కాలు:

ఏదో ఒక రోజు చేయడం కంటే, రోజూ కనీసం 3045 నిమిషాల పాటు వ్యాయామం చేయడం ముఖ్యం. కీళ్లపై ఒత్తిడి పడకుండా ఉండటానికి మంచి వాకింగ్ లేదా రన్నింగ్ షూస్ ధరించాలి. వ్యాయామంతో పాటు సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. మీరు ఇప్పుడే ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంటే, నడకతో మొదలుపెట్టి నెమ్మదిగా రన్నింగ్‌కు మారడం మంచిది. మీ లక్ష్యం కేవలం ఫిట్‌నెస్ అయితే నడక సరిపోతుంది. అదే బరువు తగ్గడం అయితే రన్నింగ్ లేదా జాగింగ్ మేలు.



# ఆరోగ్యకరమైన కళ్లను పొందండి!

**స్పష్టమైన కంటిచూపు కోసం 7 సులభమైన టిప్స్..**

ప్రస్తుతం డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర స్క్రీన్‌లు ఉపయోగించడం అనేది కంటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్న విషయం తెలిసిందే. మనం ఎక్కువ సేపు స్క్రీన్‌ను చూసినా, కంటి కండరాలు అలసిపోతాయి, కళ్ళు పొడిబారతాయి. అంతేగాక, చూపు సమస్యలు పెరిగిపోతాయి. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం సరైన జీవనశైలి, పోషకాహారం, కొన్ని చిట్కాలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

### 1. 20-20-20 సూత్రం:

అందరికీ తెలిసిన 202020 రూల్‌ని పాటించడం ద్వారా స్క్రీన్ చూడడం వల్ల కంటి కండరాలపై పడ్డ ఒత్తిడిని తగ్గించవచ్చు.
ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్ చూడటం ఆపాలి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు గమనించాలి. ఈ అలవాటు కంటి కండరాలకు విశ్రాంతి ఇచ్చి, కళ్ళు పొడిబారడం, అలసటను తగ్గిస్తుంది.

### 2. సరైన భంగిమ:

స్క్రీన్ కళ్లకు కనీసం ఒక చేతి దూరంలో ఉండాలి. స్క్రీన్ కంటి స్థాయికి కాస్త దిగువగా ఉండేలా పొజిషన్ చేయాలి. గదిలో తగినంత వెలుతురు ఉండాలి, మరీ చీకటి లేదా మరీ ఎక్కువ కాంతి ఉండకూడదు.

### 3. కనురెప్పలు వాల్చడం:

స్క్రీన్ ఉపయోగిస్తున్నప్పుడు కనురెప్పలు సరిగ్గా వాల్చడం చాలా ముఖ్యం. మీరు కనీసం 60% తక్కువగా కనురెప్పలు వాల్చే అవకాశం ఉంటుంది. కనురెప్పలు వాల్చడం వల్ల కళ్ళు తేమగా ఉంటాయి, కళ్ల పొడిబారడం తగ్గుతుంది.

### 4. నిద్ర, హైడ్రేషన్:

ప్రతిరోజూ 7-9 గంటల పాటు నిద్రపోవాలి. నిద్రలేమి వల్ల కళ్ళలో పొడిబారడం, కనురెప్పలు అవడం, దృష్టి మసకబారడం వంటి సమస్యలు వస్తాయి. ప్రతిరోజూ 8-10 గ్లాసుల నీరు తాగాలి. డీహైడ్రేషన్ వల్ల కూడా కళ్ళు పొడిబారతాయి.

### 5. UV రక్షణ:

బయట ఉన్నప్పుడు UV రక్షణ ఉన్న సన్‌గ్లాసెస్ ధరించండి. ఇది కంటి శుక్లాలు, రెటీనా సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### 6. పోకాహారం


కంటి ఆరోగ్యం ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కంటికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పోషకాలు:

**విటమిన్ A:** క్యారెట్లు, బొప్పాయి
**లూటిన్ & జింక్:** ఆకుకూరలు (పాలకూర), గింజలు
**ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్:** చేపలు, వాల్‌నట్స్, విత్తనాలు
**సిట్రస్ పండ్లు:** నారింజ, నిమ్మ

### 7. కంటి వ్యాయామాలు

**కనురెప్పలు ఆర్పడం:** కళ్ళను 10-15 సార్లు వేగంగా ఆర్పండి. ఆ తర్వాత కళ్ళు మూసి విశ్రాంతి తీసుకోండి.
**కనుబొమ్మలను తిప్పడం:** కళ్ళను నెమ్మదిగా వృత్తాకారంలో తిప్పండి. మొదట క్లాక్ వైజ్, తర్వాత యాంటీ క్లాక్ వైజ్.
**దృష్టిని మార్చడం:** మీ బొటనవేలును ముఖం దగ్గర ఉంచి దానిపై దృష్టి పెట్టండి, తర్వాత దూరంగా ఉన్న వస్తువుపై దృష్టి పెట్టండి.

ఈ చిట్కాలు కంటిపై ఒత్తిడిని తగ్గించి, చూపు దెబ్బతినకుండా కాపాడతాయి. అయితే, కంటి సమస్యలు సీరియస్‌గా మారితే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.





# కావ్యా థాపర్ రొమాన్స్..

యంగ్ హీరో హవీష్ కథానాయకుడిగా, కమర్షియల్ హిట్ చిత్రాల దర్శకుడు త్రినాథ రావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫుల్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' ఇప్పటికే టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. హార్నిక్స్ ఇండియా LLP బ్యానర్‌పై కోనేరు సత్యనారాయణ, నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్యా థాపర్ కథానాయికగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజికల్ జర్నీకి శ్రీకారం చుడుతూ మేకర్స్ తొలి పాట 'కొంచెం కొంచెం'ను లాంచ్ చేశారు. మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జే మేయర్ స్వరపరిచిన 'కొంచెం కొంచెం' రొమాంటిక్ మెలోడీగా ఆకట్టుకుంటోంది. పాటలోని రొమాంటిక్ మూడ్‌ను అందంగా ప్రజెంట్ చేసిన ట్యూన్‌తో పాటు, మ్యూజిక్ అరేంజ్‌మెంట్ ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమను సరదాగా ప్రజెంట్ చేస్తోంది. సమీరా భరద్వాజ్ తన మెలోడీ వోకల్స్ తో పాటలోని భావాలను మరింత అందంగా పలికించారు. ఈ పాటలో హవీష్, కావ్యా థాపర్ మధ్య కనిపించే రొమాంటిక్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. బాలీవుడ్ నటి నర్గిస్ ఫక్రీ స్పెషల్ అప్పియరెన్స్‌తో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. ఆమె గ్లామర్‌తో పాటు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ కూడా పాటకు మరింత స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. ఆకట్టుకునే ట్యూన్, సరదా సాహిత్యం, మెలోడీ వోకల్స్, స్టైలిష్ విజువల్స్‌తో 'కొంచెం కొంచెం' పూర్తి స్థాయి రొమాంటిక్ సాంగ్‌గా అలరిస్తోంది.



# రణబాలి కోసం కఠోర సాధన

అగ్ర హీరో విజయ్ దేవరకొండ 'రణబాలి' చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. సతీమణి రష్మిక మందన్నతో కలిసి ఆయన నటించిన ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వివాహానంతరం రాబోతున్న తొలి సినిమా అదే కావడం మరింత హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. ఈ పీరియాడిక్ డ్రామా కోసం విజయ్ దేవరకొండ గుర్రపుస్వారీ, యుద్ధవిద్యల్లో శిక్షణ తీసుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేకంగా నిలుస్తుందని చెబుతున్నారు. గుర్రపుస్వారీ, కత్తిసాముతో పాటు గన్ షూటింగ్‌లో (ఫైర్‌ఆర్మ్ ఆపరేషన్) ఇంటెన్స్ ట్రెయినింగ్ తీసుకున్నాడట. గుర్రపుస్వారీ చేస్తూనే బందూక్‌ను పేల్చే యాక్షన్ ఘట్టాలపై ఆయన ప్రత్యేక తర్ఫీదును తీసుకున్నాడని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. పోరాట ఘట్టాలు అత్యంత సహజంగా కనిపించేందుకు శారీరకంగా కఠోర సాధన చేశారని, హెవీ బాడీబిల్డింగ్‌తో ఆయన లుక్స్ ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయని చెబుతున్నారు. రణబాలి పాత్ర తాలూకు శారీరక, మానసిక ఉద్వేగాల్ని ప్రతిబింబించేలా యుద్ధ వీరుడిగా ఆయన పాత్ర ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుందని అంటున్నారు. 1854, 1878 మధ్య బ్రిటీష్ కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజయ్‌అతుల్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్, కథ, దర్శకత్వం: రాహుల్ సంకృత్యాన్.

# 'రామాయణ' సాంకేతికంగా ఓ సవాల్



దేశంలోనే అత్యంత భారీగా తెరకెక్కుతున్న చిత్రం.. పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. రణబీర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, కన్నడ అగ్ర నటుడు యశ్ రావణుడిగా, కాజల్ మండోదరిగా, సన్నీడియోల్ హనుమంతుడిగా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. నమిత్ మల్హోత్రా రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం ఈ ఏడాది దీపావళికి విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతున్న 'శాన్ డియాగో కామిక్‌కాన్ 2026' వేడుకల్లో ఈ సినిమా బృందం సందడి చేసింది. ఇందులో భాగంగా ఇందులో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్‌పై రావణపాత్రధారి యశ్ ప్రశంసలు కురిపించారు. 'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. భావోద్వేగాలతో కూడుకున్న పాత్ర అది. రణబీర్ ఆ పాత్రను చాలా గొప్పగా పోషించాడు. ఈ సినిమా చూసినప్పుడు అతని నిబద్ధత కనిపిస్తుంది. సంకల్పబలం ఉంటే తప్ప ఇలాంటి సినిమాలను నిర్మించలేం. ఈ సినిమా ప్రయాణంలో జీవితానికి కావాల్సిన ఎన్నో విషయాలను తెలుసుకున్నాను. సాంకేతికంగా ఈ సినిమా ఓ సవాల్. మంచి టీమ్ కుదరడంతో అన్నీ కలిసొచ్చాయి. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం' అని తెలిపారు యశ్. ఇదిలావుంటే ఈ నెల 24న విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ వాయిదా పడింది. ట్రైలర్‌ని కూడా అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని సంకల్పించామని, అందుకే వాయిదా వేశామని, త్వరలోనే ట్రైలర్‌ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

# వంద దేవుళ్ళు' మూవీ త్వరలో ZEE5



విజయ్ ఆంటోనీ పుట్టినరోజు సందర్భంగా ఆయన రీసెంట్‌గా నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'వంద దేవుళ్ళు' ఆగస్టులో తమ ప్లాట్‌ఫామ్‌లో ఓటీటీ ప్రీమియర్ కానుందని ZEE5 తెలుగు ప్రకటించింది. అధికారిక స్ట్రీమింగ్ తేదీని త్వరలో ప్రకటించనున్నారు. ఇటీవల విడుదలైన 'పరిమళ & కో' ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఆకట్టుకుంది. జయరామ్, ఊర్వశి నటించిన ఈ చిత్రంలో కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్ అన్ని రకాల అంశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ విజయం ప్రేక్షకులకు వాస్తవికమైన, సులభంగా అర్థమయ్యే, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లను అందించాలనే ZEE5 తెలుగు నిబద్ధతను మరింత చాటింది. ఇప్పుడు ZEE5 తెలుగు ఈ విజయ పరంపరను కొనసాగించేందుకు 'వంద దేవుళ్ళు'తో ముందుకు వస్తోంది. ఇది ఫ్యామిలీ అంతటినీ ఒకచోట చేర్చే సామర్థ్యం ఉన్న చిత్రం. ఈ మూవీలోని భావోద్వేగాలు పూర్తిగా భిన్నమైనవి. నిజ సంఘటనల ఆధారంగా రూపొందిన 'వంద దేవుళ్ళు' చిత్రం వింతతువు, ఆమె ఇద్దరి కొడుకుల చుట్టూ తిరుగుతుంది. నలభై దాటడం, మధ్య వయస్సుకి వచ్చిన అమ్మని మళ్లీ పెళ్లి చేయాలని కొడుకు అనుకోవడం, ఆ తల్లి సైతం తోడును వెతుక్కోవాలని ఆలోచించినప్పుడు, ఆమె నిర్ణయం బంధువులు, గ్రామస్తులు, మొత్తం సమాజం నుండి ప్రతిఘటనను ఎదుర్కొంటుంది. తల్లి, కొడుకుల మధ్య ఉండే అందమైన బంధమే ఈ కథకు ప్రధాన ఆకర్షణ. ఒక తల్లి తన జీవితాంతం చేసే లెక్కలేనన్ని త్యాగాలను హైలైట్ చేస్తుంది ఈ చిత్రం. ఒక కొడుకు తన తల్లి కష్టాలను, త్యాగాలను చూసి, గుర్తించడమే కాకుండా, సామాజిక విమర్శలను ఎదుర్కొని కూడా తన సంతోషాన్ని తనే ఎంచుకునేలా ఆమెను ప్రోత్సహించడం ఈ మూవీలోని కోర్ పాయింట్ అని చెప్పుకోవచ్చు. తల్లీకొడుకుల అద్భుతమైన బంధాన్ని తెరపై అంతే అద్భుతంగా చూపించారు. 'వంద దేవుళ్ళు' ఒక ఒంటరి తల్లి కథను చెబుతున్నప్పటికీ దానిలోని భావోద్వేగాలు కేవలం ఒక మహిళ ప్రయాణానికే పరిమితం కావు. ఈ చిత్రం వివాహం, మాతృత్వం, త్యాగం, సహచర్యం, మహిళలపై అణచివేతను చూపిస్తుంది. అన్ని తరాల తల్లులు, వివాహిత మహిళలు తమకు తాము అన్వయించుకోగలిగే కథగా నిలుస్తుంది. ఈ చిత్రం థియేటర్లలో కూడా మంచి వసూళ్లను సాధించింది. ఇందులోని సహజమైన భావోద్వేగాలు, నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేటి ప్రేక్షకులు కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా, చర్చలను రేకెత్తించి, మారుతున్న సామాజిక వాస్తవాలను ప్రతిబింబించే కథల కోసం ఎదురుచూస్తున్నారని మేము నమ్ముతున్నాము. 'వంద దేవుళ్ళు' సరిగ్గా అదే చేస్తుంది. ఈ మూవీ మన మూలాల్లోని కథనాన్ని, ప్రగతిశీల, ఆలోచింపజేసే ఇతివృత్తంతో మేళవించి, భావోద్వేగభరితంగా అందరికీ చేరువయ్యేలా చేస్తుంది. ఈ సందర్భంగా మార్కెటింగ్ సౌత్, తమిళ & మలయాళం బిజినెస్ హెడ్ లాయిడ్ సి జేవియర్ మాట్లాడుతూ.. ''పరిమళ & కో.' చిత్రానికి లభించిన అఖండ స్పందన వాస్తవికమైన, అందరికీ చేరువయ్యే కథల పట్ల ప్రేక్షకుల ఆసక్తిని మరోసారి ధృవీకరించింది. 'వంద దేవుళ్లు'తో మేము ఆ ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయాన్ని జోడిస్తున్నాము. మేము మా వైవిధ్యభరితమైన కంటెంట్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ అన్ని భాషలలో కుటుంబ వినోదానికి అంతిమ గమ్యస్థానంగా ZEE5 స్థానాన్ని బలోపేతం చేస్తున్నాం. ఈ క్రమంలో ఈ హృద్యమైన కథను తమిళ, తెలుగు, కన్నడ, మలయాళీ ప్రేక్షకులకు అందించడానికి ఉత్సాహంగా ఉన్నాము" అని అన్నారు.



# చూపిస్తే తప్పేంటీ..

దుస్తుల ఎంపికపై వచ్చే విమర్శలు, కాంట్రవర్సీల గురించి దివి నిర్మొహమాటంగా మాట్లాడారు. "నాకు నచ్చినవి నేను ధరిస్తాను" అని దివి వద్యా.. స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం తన అందాన్ని, నైపుణ్యాలను ప్రదర్శించడానికి సోషల్ మీడియా, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఒక ముఖ్యమైన ప్లాట్‌ఫారమ్ అని ఆమె పేర్కొన్నారు. "నేను కత్తిలా ఉంటాను అని చూపించుకోవడానికి నాకున్న ఒకే ఒక ప్లాట్‌ఫారమ్ సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్," అని దివి వద్యా అన్నారు. ఫస్ట్ లుక్స్ ముఖ్యం అని, ఆ తర్వాతే నటన, ఇతర నైపుణ్యాలు పరిగణనలోకి వస్తాయని ఆమె అన్నారు. హాట్ డ్రెస్సింగ్‌పై జరుగుతున్న కాంట్రవర్సీల గురించి మాట్లాడుతూ, కొంతమంది వ్యక్తులు "లూస్ టంగ్"తో మాట్లాడటం సరికాదని దివి అన్నారు. ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా, లేదా "అగ్లీగా" లేదా "చిల్లరగా" కనిపించకుండా దుస్తులు ధరించడం ముఖ్యమని ఆమె చెప్పారు. వ్యక్తిగతంగా, తాను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోల కోసం కొన్ని దుస్తులు ధరించినా, బయట ప్రైవేట్ ఈవెంట్లలో అలాంటివి వేసుకోనని ఆమె తెలిపారు. షార్ట్ డ్రెస్సులు వేసుకోవడం తప్పు కాదని, కానీ "ఎక్కడ ఏది వేసుకోవాలో అక్కడ అది వేసుకొని వెళ్తే బెటర్" అని ఆమె స్పష్టం చేశారు. బీచ్‌లో బికినీ, టెంపుల్‌లో చీర లేదా లంగా ఓణి ధరించడం వంటి పరిస్థితులకు తగిన దుస్తులను ఎంపిక చేసుకోవడంపై ఆమె ఉదాహరణలు ఇచ్చారు. పబ్, లేదా ఇతర దేశాలలో దుస్తుల ఎంపిక మరింత స్వేచ్ఛగా ఉండవచ్చని ఆమె అన్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**